# కనులపండువగా గోదాదేవి కల్యాణం


మహావిష్ణు ఆలయంలో..


కృష్ణ మందిరంలో..


వేణుగోపాలస్వామి దేవస్థానంలో..

నెల్లూరు(బృందావనం): నగరంలోని అయ్యప్పస్వామి దేవస్థాన ప్రాంగణంలో గల గురువాయూర్ మహావిష్ణు ఆలయంలో గోదాదేవి కల్యాణాన్ని వేడుకగా ఆదివారం నిర్వహించారు. అయ్యప్ప సేవా సమాజ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం, శంకరన్, మురళీమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

• మహాత్మాగాంధీనగర్‌లోని కృష్ణ మందిరంలో ఆండాళ్ గోదాదేవి, రంగనాథస్వామి కల్యాణోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. ఉభయకర్తలుగా లక్ష్మీనరసింహయాదవ్, పద్మ, భాగవతుల విజయరాఘవేంద్ర, శైలజ దంపతులు వ్యవహరించారు.

• మూలాపేటలోని రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవస్థానంలో ఆండాళ్ తాయార్లు, స్వామివారికి భోగి కల్యాణాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. కోలాట ప్రదర్శనను విఘ్నేశ్వర నాట్యమండలి ఆధ్వర్యంలో జరిపారు. దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తల మండలి చైర్మన్ మజ్జిగ చంద్రమౌళిరెడ్డి, ఈఓ దాసరి చంద్రశేఖర్‌రావు పాల్గొన్నారు.

• నగరంలోని శ్రీదేవీ, భూదేవీ సమేత తల్పగిరి రంగనాథస్వామి దేవస్థానంలో ప్రాకారోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. స్వామివార్ల ఎదుర్కోలు ఉత్సవాన్ని వేడుకగా జరిపారు. అనంతరం గోదాదేవి, తల్పగిరి రంగనాథస్వామి భోగి కల్యాణాన్ని నిర్వహించారు. తొలుత పేట ఉత్సవాన్ని విశేషంగా జరిపారు. ఉభయకర్తలుగా కృష్ణచరిత మానస ప్రచార మండలి తరఫున కొండేటి పెంచలయ్య, లలితా కుమారి వ్యవహరించారు. ఈఓ వెంకటేశ్వర్లు, ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

• నెల్లూరు(బారకాసు): గోమతినగర్‌లోని సత్యసాయి మందిరంలో గోదాదేవి, రంగనాథస్వామి కల్యాణ మహోత్సవాన్ని సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉభయకర్తలుగా మెట్టా సుధాకర్‌రెడ్డి, ప్రవీణమ్మ దంపతులు వ్యవహరించారు. మందిర గౌరవాధ్యక్షుడు మురళీకృష్ణ, సమితి కన్వీనర్ కొండా శేషగిరిరావు పాల్గొన్నారు.

• గోదాదేవి కల్యాణ మహోత్సవానికి ముందు భోగి పండ్లతో చిన్నారులను ఆశీర్వదించారు.

• నెల్లూరు(వీఆర్సీసెంటర్): వెంకటేశ్వరపురంలో కొలువైన శ్రీదేవీ, భూదేవీ సమేత ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో గోదా కల్యాణాన్ని నిర్వహించారు. ఉభయకర్తలుగా రామ్మోహన్‌రావు, రామలక్ష్మి దంపతులు వ్యవహరించారు. ఆలయ ప్రధానార్చకుడు సాయిభరద్వాజ తదితరులు పాల్గొన్నారు.


వెంకటేశ్వరపురంలో..


రంగడి సన్నిధిలో..


సత్యసాయి మందిరంలో..


చిన్నారులపై భోగి పండ్లు పోసి ఆశీర్వదిస్తున్న మహిళలు

## ఆనందోత్సాహాలతో భోగి


భోగి పండగను నగరంలో ఆదివారం వేడుకగా జరుపుకొన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలు తమ ఇళ్ల ముంగిట.. కూడళ్లలో భారీ భోగి మంటలు వేశారు.
– నెల్లూరు(బృందావనం)

## భోగి పండ్ల వేడుక



నెల్లూరు(బృందావనం): గాంధీబొమ్మ సమీపంలోని వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో భోగి వేడుకను సింహపురి సంక్రాంతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. చిన్నారులపై భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. ఉత్సవ సమితి అధ్యక్షుడు రంగరాజన్, టీవీఎస్ కల్యాణ సదన్ మేనేజింగ్ ట్రస్టీ ఫణిరత్నం, సింహపురి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిట్టి సత్యనాగేశ్వరరావు, సురేంద్రరెడ్డి, శ్రీనివాసులు, విజయలక్ష్మి, ప్రసాద్, శరవణ, బుజ్జయ్య, సుబ్రహ్మణ్యం, హర్షవర్ధన్, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## మహారుద్రాభిషేకానికి ఆహ్వానం



నెల్లూరు(దర్గామిట్ట): ముఖ్యమంత్రి పీఠాన్ని జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి అధిరోహించాలని కాంక్షిస్తూ కొడవలూరు మండలం నార్తురాజుపాళెంలో శనివారం నిర్వహించనున్న నారికేళ సహిత రసలింగేశ్వర మహారుద్రాభిషేకం, సుదర్శన యాగానికి హాజరుకావాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులను కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆదివారం ఆహ్వానించారు. ఈ మేరకు ఎంపీని నగరంలోని ఆయన నివాసంలో కలిశారు. నల్లపరెడ్డి రజత్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్ల అందజేత



నెల్లూరు(బృందావనం): మైసూరు దత్తపీఠ ఉత్తరాధికారి దత్త విజయానందతీర్థ జన్మదినాన్ని పురస్కరించుకొని నగరంలోని ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్ద దివ్యాంగులు, వృద్ధులు, నిరుపేదలకు దుప్పట్లను ఆదివారం పంపిణీ చేశారు. గీతా వైభవ్ ట్రస్ట్ చైర్మన్ నజీర్‌బాషా, కోట సత్యం, దత్త భక్తమండలి కన్వీనర్ రుష్యేంద్రబాబు సహకారంతో కార్యక్రమాన్ని చేపట్టారు.

### అన్నదానం

మైసూరు దత్తపీఠ ఉత్తరాధికారి దత్త విజయానందతీర్థ జన్మదినాన్ని పురస్కరించుకొని కొండాయపాళెం రోడ్డులోని జనహిత, వాత్సల్య ఆశ్రమంలో అన్నదానాన్ని దత్త భక్తమండలి ఆధ్వర్యంలో నిర్వహించారు.

## క్యాలెండర్ల ఆవిష్కరణ

నెల్లూరు(వీఆర్సీసెంటర్): పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ క్యాలెండర్లను నగరంలోని ఆర్ అండ్ బీ అతిథిగృహంలో ఆదివారం ఆవిష్కరించారు. ప్రభుత్వోద్యోగుల సంఘ నేత శరత్‌బాబు, పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర నేతలు నరహరి, కమలాకర్, మహేష్‌కుమార్, శ్రీనివాస్, సురేష్, రాజశేఖర్‌రావు, దయాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతిని సుఖసంతోషాలతో జరుపుకోవాలి

నెల్లూరు(బారకాసు): సంక్రాంతిని ప్రజలు సుఖసంతోషాలతో జరుపుకోవాలని నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ ఆదివారం ఒక ప్రకటనలో కాంక్షించారు. నగర ప్రజలు, నుడా కార్యాలయాధికారులు, సిబ్బందికి సంక్రాంతి శుభాకాంక్షలను తెలియజేశారు.

## మహాలక్ష్మమ్మకు పూజలు నేడు

నెల్లూరు(బృందావనం): సంక్రాంతిని పురస్కరించుకొని మూలాపేట బెస్తపాళెంలోని మహాలక్ష్మి దేవస్థానంలో అమ్మవారికి మహాపూజను సోమవారం నిర్వహించనున్నామని దేవస్థాన చైర్మన్ గొల్ల సుబ్బారావు, కార్యనిర్వాహకుడు శేఖర్‌బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు తరలిరావాలని కోరారు.

## ఎస్సీల సమస్యలపై వినతి


విక్టర్ ప్రసాద్‌ను సత్కరిస్తున్న నేతలు

నెల్లూరు రూరల్: ఎస్సీ కమిషన్ రాష్ట్ర చైర్మన్ విక్టర్ ప్రసాద్‌ను నగరంలోని ఆర్ అండ్ బీ అతిథిగృహంలో రైల్వే బోర్డు సభ్యుడు స్వర్ణా వెంకయ్య ఆధ్వర్యంలో ఆదివారం సత్కరించారు. ఎస్సీల సమస్యలను విన్నవించగా, పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగ జిల్లా అధ్యక్షుడు పాలకీర్తి రవి, జిల్లా అధికార ప్రతినిధి తలమంచి సురేంద్రబాబు, రూరల్ మహిళా నేత అరవ కామాక్షి తదితరులు పాల్గొన్నారు.

## డీఎల్పీఆర్వోకు పదోన్నతి

నెల్లూరు(దర్గామిట్ట): జిల్లా పౌరసంబంధాల శాఖ డీఎల్పీఆర్వో రమేష్‌కు పదోన్నతి లభించింది. ప్రకాశం జిల్లా డీపీఆర్వోగా నియమిస్తూ ఐ అండ్ పీఆర్ కమిషనర్ ఉత్తర్వులను ఆదివారం జారీ చేశారు. రమేష్‌కు డీడీ సదారావుతో పాటు పలువురు అభినందనలను తెలియజేశారు.

## క్లుప్తంగా

### మర్యాదపూర్వకంగా..



నెల్లూరు(దర్గామిట్ట): రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని నగరంలోని ఆయన కార్యాలయంలో కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ మేరిగ మురళి, డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి మర్యాదపూర్వకంగా ఆదివారం కలిశారు. మంత్రికి సంక్రాంతి శుభాకాంక్షలను తెలియజేసి సత్కరించారు.

### ఎస్సీ కమిషన్ చైర్మన్‌కు స్వాగతం



నెల్లూరు(దర్గామిట్ట): నగరానికి ఆదివారం విచ్చేసిన ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్‌ను ఆర్ అండ్ బీ అతిథిగృహం వద్ద జేసీ కూర్మనాథ్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందజేసి స్వాగతం పలికారు. తెలుగుగంగ స్పెషల్ కలెక్టర్ చిన్న ఓబులేసు, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### చీరల పంపిణీ



నెల్లూరు(సెంట్రల్): సంక్రాంతిని పురస్కరించుకొని పేదలకు చీరలు, ఆహారాన్ని ఆదివారం పంపిణీ చేశామని పర్వతరెడ్డి బలరామిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు బలరామిరెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 28వ డివిజన్ ఇన్‌చార్జి నెల్లూరు మదన్‌మోహన్‌రెడ్డి, నిర్వా మేనేజింగ్ ట్రస్టీ ప్రవంతి, సురేష్, వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పొన్నవోలును కలిసిన రంగారెడ్డి



నెల్లూరు రూరల్: ప్రభుత్వ అడిషనల్ అడ్వొకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డిని కనుపర్తిపాడులో విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా సంక్రాంతి శుభాకాంక్షలను తెలియజేశారు. సన్నపురెడ్డి పెంచలరెడ్డి పాల్గొన్నారు.

### మన్సూర్‌కు నివాళి



నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలో పేదల సమస్యల పరిష్కారం కోసం పోరాడిన వ్యక్తి మన్సూర్ అని సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ కొనియాడారు. మన్సూర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన సమాధి వద్ద సీపీఎం నేతలు ఆదివారం నివాళులర్పించారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మాదాల వెంకటేశ్వర్లు, నెల్లూరు నగర, రూరల్ కార్యదర్శులు కత్తి శ్రీనివాసులు, బత్తల కృష్ణయ్య, నేతలు చంద్రారెడ్డి, సూర్యనారాయణ, శ్రీనివాసులు, డీవైఎఫ్ఐ నగర కార్యదర్శి నరసింహ, సురేష్, ప్రసాద్‌బాబు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

### ఘన సన్మానం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని అంబేడ్కర్ భవన్‌కు ఆదివారం విచ్చేసిన ఎస్సీ కమిషన్ రాష్ట్ర చైర్మన్ మారుమూడి విక్టర్‌ప్రసాద్‌ను చెస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుమన్ సత్కరించారు. అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి భారీగా తరలిరావాలని సుమన్ కోరారు.